


మంగళవారం 27 జనవరి 2026 పేజీలు : 10

# లక్ష్యంతో చదవాలి

## ... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



- కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలిసి భోజనం సౌకర్యాలపై ఆరా

11

సంగారెడ్డి , జనవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉద్బోధించారు. నారాయణఖేడ్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో అందిస్తున్న వసతులు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు భోజన సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం రుచిగా ఉందా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యంగా ఉందని, మెనూ ప్రకారమే అందిస్తు న్నారని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు.డైనింగ్ హాల్ లేకపోవడంతో భోజన సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగఫలమే

# గణతంత్ర దినోత్సవం

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
- వివిధ ప్రభుత్వ పథకాల శకటాలు ప్రదర్శన
- వివిధ పాఠశాల విద్యార్థినీ
- విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

2



# హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న కెన్నడీ స్కూల్‌లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే కోర్సులో ఆయన చేరారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ప్రోగ్రామ్ ఓరియంటేషన్, సహ విద్యార్థుల పరిచయంతో తరగతులు మొదలయ్యాయని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఈ సమయం లో సీఎం రేవంత్ రెడ్డి వివిధ తరగతులు, కేస్ స్టడీ అనాలిసిస్, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్‌లో పాల్గొంటున్నారు. ఈ కోర్సులో భాగంగా ఆయన ఇతర విద్యార్థులతో కలిసి అసైన్‌మెంట్లు, హోంవర్క్, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంటుంది. జనవరి 30 వరకు ఈ తరగతులు కొనసాగుతాయి. కోర్సు పూర్తయ్యాక రేవంత్ రెడ్డి హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారు.స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఇలాంటి కోర్సులో చేరడం ఇదే తొలిసారని సీఎంవో పేర్కొంది. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి వచ్చిన వారు ఈ తరగతులకు హాజరవుతున్నారు. మరోవైపు, బోస్టన్ ప్రాంతంలో 'ఫెర్న్' అనే మంచు తుపాను కారణంగా అత్యవసర పరిస్థితి నెలకొంది. రెండు అడుగుల మేర హిమపాతం, మైనస్ 20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ రేవంత్ రెడ్డి తరగతులకు హాజరవుతున్నారు. గత వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా అమెరికా వెళ్లారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో కోర్సులో చేరడంపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పించింది. నాయకత్వం అనేది స్వల్పకాలిక కోర్సుల ద్వారా కాకుండా, పాలన, జవాబుదారీతనం, క్షేత్రస్థాయిలో ఫలితాల ద్వారా నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి



ఎన్.వి.సుభాష్ వ్యాఖ్యానించారు. "ఇలాంటి అకడమిక్ కోర్సులను జీవితంలో ముందే పూర్తి చేయాల్సింది కదా?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అసలైన తరగతి గది ఆయన పాలిస్తున్న రాష్ట్రమే కానీ, విదేశీ క్యాంపస్ కాదని ఎద్దేవా చేశారు. ఈ పర్యటన ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ఉందని, దీనికి అవుతున్న ఖర్చుపైనా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు.

# ఎందరో మహనీయుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం

మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 26 ( ప్రజాజ్యోతి) :

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పాలనాధి కారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు నా నమస్కారాలు మరియు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత. అని గుర్తు చేశారు. తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువదు. సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని గౌరవ ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను.అని అన్నారు .ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాను అని తెలిపారు.

### మహాలక్ష్మి

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 62 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 126 కోట్ల 57 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.అని అన్నారు.

### గృహజ్యోతి

గృహజ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 28 వేల 811 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 84 కోట్ల 58 లక్షల సబ్సిడి అందచేసింది. అన్నారు.

### రైతు భరోసా

రైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున, వానాకాలం 2025-26 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు సంవత్సరానికి ప్రతి ఎకరాకు 12000/- రూపాయల చొప్పున, అంటే ప్రతి సీజన్ కు 6000/- రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు.

### రైతు రుణమాఫీ

దేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో రాష్ట్రం లోని రైతాంగం నేడు పండగ జరుపుకుంటుంది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది అని అన్నారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 31 వేల 041 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 85 కోట్ల 18 లక్షల 47 వేల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో నెట్వర్క్ ఆస్పత్రులలో శస్త్ర చికిత్సలు చేయించబడినవి.అని వివరించారు.




### 500 రూపాయలకే వంట గ్యాస్

ఈ పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1,26,961 మంది లబ్దిదారులకు 4,68,195 గ్యాస్ సిలిండర్లు రూ.500/- లకే సప్లై చేయడం జరిగింది మరియు దీనికి గాను ఇప్పటి వరకు 13.18 కోట్ల రూపాయలు సబ్సిసిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. తెలిపారు.

### ధాన్యం కొనుగోలు మరియు సన్నాలకు రూ.500 బోనస్

2025-26 1,04,371 - 3,77,914.880 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 902.84 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగింది. సన్న ధాన్యం 1,43,212.240 మెట్రిక్ టన్నులు 37,416 మంది రైతుల నుండి సేకరించటం జరిగింది. మరియు క్వింటాలుకు రూ. 500/-ప్రకారం బోనస్ కింద 32,193 రైతుల ఖాతాలలో 61.53 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగింది. అన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఈ పథకము కింద ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సబ్సిడి పై రూ.460.45 కోట్లతో మొదటి విడతలో (9209) ఇండ్లు మంజూరి చేయడం అయినది, ఇప్పటికే (6377) ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, అందులో భాగంగా నిర్మాణ ప్రగతిని బట్టి (4796) మంది లబ్ది దారులకు వారి ఖాతాలలో రూ.101.29 కోట్లు జమ చేయడం జరిగినది. చెప్పారు.

### ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగుకు ఇప్పటి వరకు 371 మంది రైతులచే 1629 ఎకరాల విస్తీర్ణములో 457 లక్షల రూపాయల సబ్సిడీతో ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 476 మంది రైతులకు 1156 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 381.64 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది. వివరించారు.

### విద్య

మెదక్ జిల్లా లోని రామాయంపేట్ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిషియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు 200 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను. అని వెల్లడించారు.

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

జిల్లాలో చేయూత పించండ్ల పథకం ద్వారా 1 లక్ష 09 వేల 572 శ లబ్దిదారులకు 24 కోట్ల 52 లక్షల రూపాయలు పించనులు పంపిణి చేయడం జరిగింది.అని అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి ద్వారా 5 వేల 683 సంఘాలకు రూ. 564 కోట్ల 40 లక్షల ఋణాలు అందించడం జరిగింది. 2025-26 సంవత్సరములో 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వడ్డీ లేని ఋణాలు క్రింద 10,574 సంఘాలకు గాను రూ.21.68 కోట్ల వడ్డీ డబ్బులు మంజూరు చేయడం జరిగినది. అని తెలిపారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మెదక్ జిల్లలో 1 లక్ష 94 వేల 322 మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేయడం జరిగినది.అని తెలిపారు.

### మెప్మా

ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 450 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 57 కోట్ల 73 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది. 2023-24 మరియు 2024-25 సంవత్సరమునకు వడ్డీలేని రుణాల పంపకం ద్వారా 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మంజూరి చేయడంజరిగింది. స్త్రీ నిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 473 స్వయం సహాయక సంఘ సభ్యులకు 13 కోట్ల 48 లక్షల రూపాయలు ఋణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి" లో భాగంగా 2025-26 సంవత్సరములో నుండి ఇప్పటి వరకు 152 వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం కు 5కోట్ల 38 లక్షల 70 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 03 క్యాంటీన్ లు మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. రామాయంపేట్,



నర్సాపూర్ మరియు తూప్రాన్ మునిసిపాలిటీలలో 18,480 ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణి చేయడం అలాగే

### అటవీ శాఖ

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 37 లక్షల 10 వేల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటివరకు 38 లక్షల 33 వేల మొక్కలు నాటడం జరిగింది.

### మత్స్య శాఖ

2025-26 సంవత్సరానికి గాను 100% రాయితీ ఉచిత చేప పిల్లల పంపకం లో బాగముగా (913) చెరువులలో 345.54 లక్షల చేప పిల్లలు రూ.358.168 లక్షల ఖర్చుతో విడుదల చేయడం జరిగినది. దీని వలన 15761 మంది మత్స్య కారులు ప్రత్యక్షముగా జీవనోపాదిని పొందుచున్నారు.

సాగు నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

### మధ్య తరహా ప్రాజెక్ట్ :-

ఘనపూర్ ఆనకట్ట మధ్య తరహా ప్రాజెక్ట్, కొల్చారం మం. చిన్న ఘనాపూర్ దాని ఆనకట్ట ఎత్తు పెంచుటకై మరియు పునరుద్ధరణకై ప్రభుత్వము రూ.4364.00 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు 57.28% పూర్తి అయినవి. ఎత్తు పెంచుట పనులు పురోగతిలో ఉన్నది. వీటీ ద్వార 21625 ఎకరాల నుండి 26625 ఎకరాల వరకు సాగులోకి వస్తాయి. వనదుర్గా ప్రాజెక్ట్ (ఘన్పూర్ ఆనికట్) కెనాల్ సిస్టమ్, చిన్నఘన్పూర్ (గ్రామం), కుల్చారం (మం) మెదక్ (జిల్లా)లో కాలువ బ్యాలెన్సునుల ఆధునికీకరణకై ప్రభుత్వము రూ.5032.50 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. 56 % శాతం పనులు పూర్తియైనవి. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసి పాలిటీలు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మ కమైన అభివృద్ధి సాదించడం జరగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని ముగించారు.

# వెల్దుర్తి పంచాయతీకి వైకుంఠ రథం అందజేత

**తండ్రి జ్ఞాపకార్థంగా వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి సేవా భావం**




**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 26**

వెల్దుర్తి గ్రామ పంచాయతీకి వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి వెంకటరెడ్డి గారి జ్ఞాపకార్థంగా సోమవారం వైకుంఠ రథాన్ని అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. గ్రామంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అంతిమ సంస్కారాల సమయంలో ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు ఈ రథం ఎంతో ఉపయోగపడనుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే సంకల్పంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ఈ వైకుంఠ రథాన్ని పంచాయతీకి అప్పగించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోదండ కృష్ణ గౌడ్, సర్పంచ్ ఆదర్శ్, స్థానిక వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 26**

వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ, దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.గణతంత్ర దినోత్సవం దేశభక్తి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**అల్లాదుర్గం జనవరి 26 (ప్రజాజ్యోతి)**



అల్లాదుర్గం.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణతంత్ర వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ తుకారం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడు తూ భారతదేశానికి స్వాతంత్రం అనంతరం 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అప్పటినుండి భారత్ గణతంత్ర దేశంగా అవతరించిందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, రవికుమార్, నరసింహారెడ్డి ,రవీందర్ శివకుమార్ ,శంకర్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల ప్రాణత్యాగాలు అమోఘం

**-డిప్యూటీ మాజీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి**

**-ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**మెదక్ ( ప్రజాజ్యోతి ) జనవరి 26 :**

జాతీయ జెండాను మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు యం . పద్మ దేవేందర్ రెడ్డి. ఆవిష్కరించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్,మెదక్ పట్టణ నాయకులతో కలిసి గాంధీ, బి.ఆర్.



అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను, ప్రాణత్యాగాలను కొనియాడారు. స్వతంత్ర సమర యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల పోరాటం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి.జగపతి కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్ అహ్మద్ , మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్,వంజరి.జయరాజ్ భీమరి. కిషోర్, సోహెల్, చంద్రకళ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ తక్షిల విద్యాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం లోని జుజల్ పూర్ శివారులోని ఈ తక్షిల విద్యాలయం లో గణతంత్ర దినోత్సవశీ సందర్భంగ ఈ తక్షిల విద్యాలయం జాతీయ జెండాను విద్యాలయం వ్యవస్థా పకులు శాంతప్ప పంతులు సోమవారం ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగ ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థు లకు ఈ తక్షిల విద్యాలయం కరస్పాండెంట్ ఘనంగా సత్కరించి విద్యార్థులకు అభినందించారు. విద్యార్థులు




చదువుతోనే భవిషత్తు ఆధారపడి ఉంటుం దన్నారు. కష్టపడి చదివితే ఉజ్వల భవిషత్తు, ఉన్నత ఫలితాలు సాధిస్థరన్నారు, విద్యార్థులకు ప్రతి భావంతులను చెయ్యడం , ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపా రు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్సులు, కళాత్మక నృత్యాలు చూసి ప్రేక్షకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజేత హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)**

ఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం రహేమాన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి ప్రతిభ చూపిన విద్యార్థిని రుబీన సర్వర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ప్రిన్సిపల్ శ్రీనివాస్




రెడ్డి ఆమెకు రూ.10,000 నగదు బహుమతిని అందజేసి శాలువతో సన్మానించారు.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు




పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్సులు, కళాత్మక నృత్యాలు చూసి ప్రేక్షకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అల్లాదుర్గం జనవరి 26 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆయా గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల వద్ద గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గంలో ని జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి సౌజన్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లయ్య, పంచాయతీరాజ్ ఉప కార్యాలయం వద్ద డి. ఈ ప్రభాకర్, ఎంపీడీవో కార్యాలయం లో




ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శంకర్, సిఐ కార్యాలయంలో శంకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సారిక, ఐకెపి లో ఏపీఎం రుక్మిణి, ఈజీఎస్ వద్ద ఏపీవో సుధాకర్, జెడ్పిహెచ్ఎస్ ఉన్నత బాలుర పాఠశాలలో హెచ్ఎం పిచ్చయ్య, బాలికలు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం స్వప్న, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం నాగరాజు, కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ తుకారం, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ ఓ స్రవంతి, ముదిరాజ్ సంఘం వద్ద అధ్యక్షులు రాములు, వీటితోపాటు గ్రామాలలో ప్రజలు గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ మండల శాఖ**

**జహీరాబాద్, జనవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టీఎన్జీవో భవన్ జహిరాబాద్ నందు జరుపుకోవడం జరిగినది. ముఖ్య అతిథిగా టిఎన్ జిఒఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, శ్ బ్రేవరేజస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్, దేవి ప్రసాద్ రావడం జరిగింది. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 43%, 30% ఫిట్మేంట్ ఇవ్వడం, 1.7.23 పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి 5% ఐఆర్ ఇవ్వడం జరిగింది. వచ్చిన ప్రభుత్వం రెండు న్నర సంవత్సరాలు గడుస్తున్న ఉద్యోగులకు ఎలక్షన్స్ సమయంలో ఇచ్చిన హామీలు



నేరవేర్చకుండా కాలయాపన చేయటం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వేంటనే ఉద్యోగులకు ఆర్ధిక పరమైన లాభాలు సరియైన సమయంలో ఇవ్వకుండా సూమారు 42మంది విశ్రాంత ఉద్యోగులు చనిపోయారు. కావున వారి మనోభావాలను చంపకుండా, వేంటనే ఉద్యోగులకు, పెన్షనర్లకు రావలసిన డిఏ బకాయలు, పిఆర్సి, హెల్త్ కార్డులు, తక్షణమే ఇవ్వవలసి ఒదిగా డిమాండ్ చేయడం జరిగినది. ఎస్సీ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం మాట్లాడుతు ఉద్యోగు లకు రావసిన



బకాయలు వేంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గడ్డం జనార్ధన్ ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు మండల కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్ బసవరాజు మరియు బి. చంద్రశేఖర్ మహబూబ్ గోరీ, రాందాస్, బాగా రెడ్డి, గోద్దే చంద్రశేఖర్, మల్లేశం, నరసింహారెడ్డి, సోమ శేఖర్, యాకూబలి, అజీముద్దీన్, అబ్దుల్ వాయిద్ ఎం, రాఘయ్య, మరియు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కొడిపల్లి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి27**

మండల కేంద్రమైన కొడిపల్లి తో పాటు అన్ని గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం కొడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు , బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ,ఎస్ బీ ఐ బ్యాంక్ వద్ద సౌజన్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లలిత దేవి, ,స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అమర్, సమీకృత బాలికల వసతి గృహం వద్ద ఇంచార్జ్ వార్డెన్ స్వాతి ,ఎంపీడీవో కార్యాలయం వద్ద ,ఎంపిడివో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ , అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ డి ఈ ఈ



అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగీత, పశు వైద్య కార్యాలయం వద్ద , డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరిండెంట్ వెంకటలక్ష్మి, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజ్ ,ఆదర్శ వసతి గృహం వద్ద, ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ప్రణయ్ కుమార్ . మండల పరిధి అన్ని గ్రామాలలో పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో , కొడిపల్లి ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, పంచాయతీ వార్డ్ సభ్యులు, మెడికల్



ఆఫీసర్ శ్రీకాంత్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ నాయకులు అమర్ సింగ్ రాథోడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, పోలా నవీన్ కుమార్, నాయకులు పుండరీకం గౌడ్ సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్ వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు మాజీ ఎంపీపీ రాజు నాయక్ , మాజీ సర్పంచ్ రాజేందర్, కొడిపల్లి సెక్రెటరీ వెంకటేశం , కరోబార్ ఎల్లం, హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**

పెద్ద శంకరంపేట మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్వో శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. పేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.





మండలవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, విద్యాసంస్థల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా సంస్థల ప్రతినిధులు, నాయకులు దేశభక్తి నినాదాలతో వేడుకల్లో పాల్గొన్నారు. దేశభక్తి వాతావరణంలో సాగిన ఈ వేడుకలు మండలమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు....

## ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు .

**నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజెద్, చంద్ పాషా, మహ్మద్ మజార్, సజీద్, ముజీబ్ ఖాన్,అబ్దుల్లా ఉస్మాన్, షేక్ ఫయాజ్, మోయిన్, నెహాల్, మొహ్సిన్, మొయిన్ మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు.చింత సాయినాథ్

**కొండాపూర్ ప్రజా జ్యోతి**



కొండాపూర్ మండల పరిధిలోని అలియబాద్ గ్రామంలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ సోమవారం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు సాయినాథ్ ని ఘనంగా సన్మానించారు . గ్రామంలో సుఖసంతోషాలు, శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక దువాలు, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ , కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్ , ప్రేమనందం ,మాజీ సర్పంచ్ ఫాయ్యుమ్ , పెంటయ్య, పోచయ్య, గ్రామ సర్పంచ్ రత్నయ్య వెంకటేశం ,మాజీ ఎస్ఐ లు ఎలాయ్య, విఠల్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా వ్యవసాయ విస్తరణ అధికారిణీ. కృష్ణవేణి కి ఉత్తమ సేవ అవార్డు. ఏ డి ఏ నూతన్ కుమార్.

**కల్హే ర్. 26. జనవరి ప్రజా జ్యోత**



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరిగిన గణతంత్ర వేడుకల్లో కల్హేర్ మండలం కృష్ణపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి (ఏవో) కృష్ణవేణి ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేశ్ కుమార్ షెట్కర్,. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి చేతుల మీదుగా వ్యవసాయ అధికారిని కృష్ణవేణి గారు ఉత్తమ సేవ అవార్డును అందుకొన్నారు. పురస్కారాన్ని స్వీకరించారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించడంపై. నారాయణఖేడ్ వ్యవసాయ సంచాలకులు ఏ.డీ.ఏ. నూతన్ కుమార్, ఏ.ఓ మహేశ్ చౌహాన్లు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు తోటి అధికారికి అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని కలిసి తెలిపారు.

# నాణ్యమైన విద్యను అభ్యసించాలి

**-ఉప సర్పంచ్ అరే రవీందర్**



**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 26 :**

విద్యార్థినీ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని తుక్కాపూర్ గ్రామ ఉపసర్పంచ్ ఆరే రవీందర్ అన్నారు. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఉప సర్పంచ్ ఆరె రవీందర్ తన సొంత ఖర్చుతో బహుమతులను ఉపాధ్యాయులు, సర్పంచ్ దొడ్ల ఆంజనేయు లు వార్డ్ సభ్యులు, చంద్రకళ.. గంగయ్య.. సుధాకర్ మమత.. నవీన్ గ్రామ యువకులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఆరే రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# రేగోడ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రేగోడ్ ప్రజా జ్యోతి జనవరి27:**

మండల కేంద్రమైన రేగోడ్ తో పాటు అన్ని గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం రేగోడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పర్వీన్ సుల్తానా చోటు మియా , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిదరికృష్ణ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం,స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పోచయ్య, సమీకృత బాలికల వసతి గృహం వద్ద ఇంచార్జ్ వార్డెన్ స్వాతి ,ఎంపీడీవో కార్యాలయం వద్ద ,ఎంపిడివో సీత రామమ్మ, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ దత్తరెడ్డి , ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సాయిలు, , ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ , టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు రాచోటి సుభాష్, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ పార్టీ కార్యాలయం వద్ద, రేగోడ్ ముదిరాజ్ సంఘం వద్ద గోండ్ల బసవేశ్వర ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే మండల పరిధిలో అన్ని గ్రామాలలో పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో , రేగోడ్ఉప సర్పంచ్ దుద్యాల ధనలక్ష్మి మల్లికార్జున్ , పంచాయతీ వార్డ్ సభ్యులు,రెగోడ్ సెక్రెటరీ అరుణ్ కుమార్ , కరోబార్ హరీష్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించిన మండల గ్రామ ప్రజలు







**కల్హే ర్. 26. జనవరి టప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలహేరు తాసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తహసిల్దార్ శివ శ్రీనివాస్ జెండాని ఎగరవేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ మన పూర్వీకుల త్యాగపలని నేడు నిర్వహించుకుంటున్న సంపూర్ణమైన ఘన తంత్ర దినోత్సవము అని వారికి మనం ఘనంగా నివాళులర్పించి వారి యొక్క సేవలను ఎల్లవేళలా గుర్తించుకోవాలని వాళ్ళు వారు చేసిన దేశసేవ బ్రిటిష్ వారితో పొట్లాడిన తీరును మన యువతి యువకులు వచ్చే తరానికి సవివరంగా చెప్పడానికి చరిత్ర తెలిసి ఉండాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరి నందన్ రావు.. ఎం ఈ ఓ సురేష్. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థానిక డాక్టర్ అనిల్ కుమార్ మరియు జేబా ఆధ్వర్యంలో జండా వందనం నిర్వహించడం జరిగింది.

నూతనంగా ఎన్నుకబడిన గ్రామపంచాయతీ సర్పంచులు తమ తమ పంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవం లో జెండా ఎగరవేయడం గొప్ప శుభ పరిణామమని ఊహకు అందని అదృష్టమని దేశ సేవ చేయడానికి కొత్త గొప్ప సమయం దొరకడం మా అదృష్టమని వారు తెలిపారు మండల కేంద్రమైన కల్హేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారం మరియు ఉప సర్పంచ్ మహేష్ పెరుమళ్ళ సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పరేడ్ చూపరులకు ఆకట్టుకుంది స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ జండా వందనాన్ని నిర్వహించడం పాఠశాల విద్యార్థులతో గీత ఆలాపన చేయడం జరిగింది..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థానిక ప్రైవేట్ పాఠశాల విద్యుత్ మరియు అగ్రికల్చర్ అంగన్వాడి కేంద్రాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఎగరవేయడం జరిగింది.ముదిరాజ్ సంఘం కల్హే ర్ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించి జండా ఎగరవేయడం జరిగింది యువ నాయకుడు ముదిరాజ్ సంఘం పిట్ల శంకర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిసికట్టుగా ఉండి దేశ స్వతంత్రం కొరకు పోరాడిన స్వతంత్ర సమరయోధులకు వందనాలు తెలుపుతూ కలిసికట్టుగా ఉండి కృషిని తో అభివృద్ధి చేసుకోవాలని యువకులను ఉద్దేశించి మాట్లాడారు. మసానపల్లి మహాదేవపల్లి. మార్ధి. కృష్ణపూర్. బీబీపేట్. ఫతేపూర్ పోచపూర్ ఖానాపూర్ అలీ ఖాన్ పల్లి రాపర్తి మిర్ఖాన్పేట్ తదితర గ్రామాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవంతారు సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించడం ప్రశాంతమైన వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు

# మల్కాపూర్ గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర వేడుకలు

**-ప్రజల సమస్యల పరిష్కారానికి ఫోన్, ఈమెయిల్ సేవల ప్రారంభం.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా పంచాయతీ సభ్యులకు తెలియజేయడానికి సౌకర్యంగా ఉండే విధంగా గ్రామపంచాయతీ తరపున ఫోన్ నంబర్ (8142111225), ఈమెయిల్ ఐడి, అలాగే ఫిర్యాదులుసలహాల పెట్టెను అధికారికంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్,



ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఏవైనా సమస్యలు, సూచనలు, అవసరాలు ఉంటే నేరుగా గ్రామపంచాయతీకి ఫోన్, ఈమెయిల్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అందుబాటులో ఉన్న ఈ సౌకర్యాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో గ్రామ వార్డు సభ్యులు అజ్గర్, లక్ష్మణ్, ముస్కాన్ ఫాతిమా ఫాహీం, శ్వేతా అనంతయ్య, శ్రీశైలం, సౌజన్య నారాయణ చారి, దశరథ్, ఇందిరమ్మ, రత్నం, సునంద శీను, నరేష్, సమాధానం అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడంతో పాటు, గ్రామపంచాయతీ ప్రజల మధ్య మరింత సమన్వయం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గోపులారం గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ మహేశ్వరి,సతీష్.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని చర్ల గోపులారం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మహేశ్వరి సతీష్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ పతకం ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్



ప్యాడ్స్,నోట్ బుక్స్, పెన్సిల్, పెన్ తదితర కిడ్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26 నుంచి మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని.. అప్పటి నుంచి భారత్ ఒక గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. ఆ చారిత్రాత్మక క్షణం నుంచే రాజ్యాంగం దేశానికి మార్గ నిర్దేశం చేస్తోందన్న గవర్నర్.. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో దేశాన్ని నడిపిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

-హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్
పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్, జనవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )

హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి,దేశ స్వాతంత్ర్య సమరయోధులు మరియు రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారత



రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శక మని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. హుగ్గేల్లీ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి.రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు శోభరాణి, నరేష్, రాసమ్మ, రూత్, సునీత, సీనియర్ నాయకులు రాములు, వెంకట్ రెడ్డి, సతీష్, నర్సింహులు, అశోక్ ఇసామోద్దిన్, సిద్దారెడ్డి,ముస్తఫా, యాదప్ప, నిర్మలమ్మ మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## విప్లవ వీరుల చరిత్ర నేటి ఆదర్శ విద్యార్థులకు యువతకు ఆదర్శం

-నేతాజీ భగత్ సింగ్ లాంటి ధీరుల చరిత్ర తెలుసుకోవాలి,,,,,
-ఆరోగ్యం శక్తి ఆటల వల్లనే వస్తుంది,,
-మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు గ జవాదనాగ రాజు,,,,,

రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 26,,

దేశం కోసం జీవితాలు అర్పించి పరాయి దేశస్థులతో పోరాటం చేసి చరిత్రలో వీరులుగా నిలిచిపోయిన వారి కథనాలు తెలుసు కోవడం నేటి విద్యార్థులకు యువతకు ఎంతైన అవసరమని రామాయంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మరియు గజవాద నాగరాజు అన్నారు ఆయన



రామాయంపేట పట్టణంలోని కళాశాల మైదానంలో గత నాలుగు రోజులుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పరక్రమ దివస్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న రామాయంపేట ఫుట్బాల్ క్రీడల ప్రారంభిస్తూ మాట్లాడుతూ ఆరోగ్యం శక్తి ఆటల వల్లనే సాధ్యమన్నారు ప్రతిరోజు ఆటలు క్రీడలు ఆడుతుంటే యవ్వనంగా ఉంటారని సోమరితనం చేతనంతనం దరికి చేరవని అన్నారు పట్టణంలో యువజ్యోతి ఆధ్వర్యంలో ఇప్పటివరకు అనేక క్రీడా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని అన్నారు ఆయన సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించాడు అనంతరం క్రీడాకారులకు ఫుట్బాల్ తన్ని ఫుట్బాల్ పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామి బోట్ల బాబు అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ క్రీడాకారుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం,,,

-ఓటమి ఒకప్పుడు గెలుపుగా మారుతుంది,,,
-నేతాజీ ఫుట్బాల్ కప్ క్రీడలలో విజేతలకు బహుమతి ప్రధానం,,,,,

రామాయంపేట ప్రజా జ్యోతి,,, జనవరి 26,,,

ఎంత పోరాడిన ఎంత శ్రమించినా గెలుపు ఓటములు సహజంగానే ఉంటాయని యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు. ఆయన గత నాలుగు రోజులుగా కళాశాల మైదానంలో జరుగుతున్న నేతాజీ ఫుట్బాల్ కప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం కార్యక్రమంలో మాట్లాడుతూ ఓ డి నా గెలిచిన పోరాటంలో నిలబడాలన్నారు. పోరాడు జరుగుతుంటేనే గెలుపు లభిస్తుందన్నారు. దేశభక్తుల జ్ఞాపకార్థం విద్యార్థుల్లో క్రీడాకారుల్లో స్ఫూర్తి నిలపడానికి వారి పేరు మీదనే టీములు



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నేతాజీ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ రాణా ప్రతాప్ ఛత్రపతి పేర్లపైనే ఫుట్బాల్ టీంలు ఏర్పాటు చేశామన్నారు జరిగిన మ్యాచ్లల్లో భగత్ సింగ్ టీం నేతాజీ టీం ఫైనల్ కు చేరుకునే అన్నారు. ఫైనల్లో నేతాజీ టీం భగత్ సింగ్ టీం పై మూడో ఒకటి గోల్స్ తో గెలిచింది అన్నారు అన్నారు. క్రీడాకారుడు అక్షరతన్ ఫైనల్ పోటీలో ప్రతిభ చూపించి మూడు గోళ్లు సాధించాడు క్రీడ క్రీడాకారులందరూ అతని లాగానే ముందుకు



వెళ్లాలని కోరుకుంటున్నాను. అన్నారు ఈ క్రీడ కార్యక్రమంలో సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.వారందరికి కూడా మై యువభారత్ మై భారత్ కేంద్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ పార్టిసిపేషన్ మెరిట్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బెస్ట్ ఎంపైర్ గా రాజ్ కుమార్ బెస్ట్ స్ట్రైకర్ గా అబనాలి బహుమతి అందుకున్నాడు. క్రీడాకారులకు మెమోటోలు మొదటి ద్వితీయ సత్యనారాయణ అందజేశాడు.

## కొడిపల్లిలో కొనసాగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 26



మండల కేంద్రమైన కొడిపల్లిలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఈనెల 23న ప్రారంభమైన జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున దేవుని లగ్నం అగ్ని గుండాలు తొక్కుట ఉక్కు గొలుసు తెంపుట బోనాలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఒగ్గు కళాకారులు అగ్ని గుండాలు తొక్కుట తదితర కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి జాతర ఉత్సవాలలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి కృపా కటాక్షం వలన ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని రైతులకు పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు కార్యక్రమంలో కొడిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రముఖులు యాదవ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత.

-గ్రామ సర్పంచ్ సి.రామచంద్ర రెడ్డి
-అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు శేఖర్.




కొండాపూర్ ప్రజా జ్యోతి



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో, ప్రభుత్వ పాఠశాలలో, సమత పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శక మని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, సమత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దావల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు శ్రీలత, అండలు గ్రామ యువకులు,పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు ఆరోగ్యం...

- గ్రామ సర్పంచ్ రాము యాదవ్



మనోహరాబాద్, జనవరి 26,( ప్రజా జ్యోతి )

మండలంలోని 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా గ్రామంలో యువకులు వాలీబాల్ టోర్నమెంట్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్, అధ్యక్షతన నిర్వహించగా గ్రామ యువకులు నాలుగో టీములుగా ఏర్పడి వాళ్లే బాల్ రన్నర్ గా విజేతలుగా గెలుపొందారు. సోమవారం, వాలీబాల్ ఛాంపియన్గా బద్రి నందు, టీం మొదటి బహుమతి గోల్డ్ కప్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు. వాలీబాల్ రనర్ గా ఎర్రోళ్ల అఖిల్ రెండవ బహుమతి కప్పు గెలుపొందారు. వీరికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా యువకులకు బహుమతులు అందజేయడంతో క్రీడలు అంటే యువకులకు ఆరోగ్యమని ఇలాంటి యువకులు ముందుండి క్రీడల్లో పాల్గొని ఇంకా ముమ్ముందు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లాలని కోరుకుంటున్నానని గ్రామ సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఉత్సాహం చూపించి సంతోషంతో బహుమతులు సర్పంచ్ చేతుల మీద తీసుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**--శ్రీవారణ పథకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ రామయ్య**



**మనోహరాబాద్, జనవరి 26 ( ప్రజా జ్యోతి)**

మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నూతన పాలకవర్గం త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. కొండాపూర్ గ్రామంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ రాము యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుంటానని ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న వెన్న అంటూ ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. రాము యాదవ్ పంచాయితీ ఆవరణలో ఎగరవేసిన మూడు రంగుల జెండాను ఒక పండుగ వాతావరణం లో నిర్వహించారు. యువకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అభివృద్ధికి తోడ్పడుతూ ముందుండాలని సర్పంచ్ రాము యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి తదితరులు పాల్గొన్నారు.వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు రాధిక మధు యాదవ్ చాకలి సత్యనారాయణ, ఎల్మ భాస్కర్, చింతల బాబు, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్,

## హనుమాన్ నగర్ ప్రైమరీ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ సంబరాలు




**-విద్యార్థులకు బహుమతులు ప్రదానం**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 26;**

శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్ హాజరయ్యారు.ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో, అక్కడ చదువుతున్న విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ బహుమతులను సర్పంచ్ రాజపేట వెంకటే శ్వర్,ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,పాఠశాల ఉపాధ్యాయు రాలు అరుణ,వినోద చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,మాజీ ఉప సర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు,షేర్‌పల్లి నరేష్,కమలయ్యగారి మల్లేశ్వరి ,నర్సింలు, రెడ్డిపల్లి స్వరూప, అశోక్ ,గ్రామ పెద్దలు బాసంపల్లి రామా గౌడ్, అశోక్, బిస్కుందు నారాయణ, పత్రాల రాజు గౌడ్,తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజా జ్యోతి జనవరి 26**

**భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని హక్కు. తాసిల్దార్ అశోక్.**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొండాపూర్ మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో కార్యాలయం ముందు సౌమ్య, పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి వీరితోపాటు సంబంధిత సిబ్బందితో కలిసి తెలంగాణ తల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి జాతీయ పథకం ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూభారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శక మని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు.

**విద్యార్థులకు బహుమతులు**



**అందజేసిన తాసిల్దార్**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేజీబీవీ విద్యార్థులకు తాసిల్దార్ అశోక్ ఎగ్జామ్ పాడ్,నోట్ బుక్, పెన్ లు విద్యార్థులకు అందజేశారు.ఈ వేడుకల్లో డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహారెడ్డి జ్ఞాపకార్థం కొత్తపేటలో ఘనంగా క్రీడా టోర్నమెంట్

**శివ్వంపేట ప్రజా జ్యోతి జనవరి 26:**

నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులు వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.టోర్నమెంట్‌లో భాగంగా వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించగా, చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక జట్లు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి.వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఫస్ట్ ప్రైజ్‌గా రూ.10,000 నగదు బహుమతితో పాటు మెమొంటోను



అందజేశారు. అలాగే కబడ్డీ పోటీల్లో విజేతలకు ఫస్ట్ ప్రైజ్‌గా రూ.10,000 నగదు బహుమతితో పాటు మెమొంటోలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నరసింహారెడ్డి సేవలను స్మరించుకుంటూ,యువత క్రీడల వైపు ఆకర్షితులై ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా దేశభక్తి భావనతో పాటు ఐక్యత మరింత బలపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నింగరబోయిన రాములు,ఉపసర్పంచ్ సారా చంద్రశేఖర్ గౌడ్,వార్డు సభ్యులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.అలాగే గ్రామ పెద్దలు పాండరీ గౌడ్,సత్య గౌడ్,నింగరబోయిన ఆంజనేయులు,ఆశగోని రాములు,రాజు,సంద్రు అశోక్,మాధవరెడ్డి,ఎలక్షన్ రెడ్డి,షాబుద్దీన్,సార మాల్లా గౌడ్,తో పాటు గ్రామస్తులు,విద్యార్థులు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కింది స్థాయి నుంచి మున్నూరు కాపు సంఘం బలోపేతం

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 26:**

మున్నూరు కాపు సంఘాన్ని కింది స్థాయి నుంచి బలోపేతం చేస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు (కే.హెచ్.ఆర్) తెలిపారు. శివ్వంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామంలో సోమవారం ఆయన పర్యటించి,తన నివాసంలో మున్నూరు కాపు కులస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.సమాజంలో సంఘం ఎదుర్కొంటున్న వెనుకబాటుతనం, కులస్తుల రాజకీయ,ఆర్థిక,సామాజిక జీవన విధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్నూరు కాపు కులబంధువులకు సంఘం డైరీలు, మేమెంటోలు (మెమెంటోలు) శివ్వంపేట



మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా కే.హెచ్.ఆర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంఘాలను ఏర్పాటు చేసి సభ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేస్తామని అన్నారు.కులస్తుల సామాజిక జీవన స్థితిగతులను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.త్వరలోనే గ్రామ,మండల,జిల్లా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కల్లూరి సహదేవ్,పైనం నర్సింలు,కల్లూరి సత్యకళ కృష్ణతో పాటు ఎం.కే పత్రిక ప్రతినిధులు వజ్జ రాజు,సానే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యపల్లిలో విద్యుత్ నిర్లక్ష్యం పరాకాష్ట

**-ఇళ్లపై వేలాడుతున్న కరెంట్ తీగలుఉ**
**ప్రాణాలతో ఆటాడుతున్న విద్యుత్ శాఖ**
**-రామాయపల్లి సర్పంచ్ పావని మహేందర్**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 25**

వెల్దుర్తి మండలం రామయ్యపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు చేతికి అందే స్థితిలో ఉండటంతో ప్రజలు, రైతులు ప్రాణ భయంతో వణికిపోతున్నారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ పావని మహేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురు గాలులు వస్తే చాలు ఎప్పుడు కరెంట్ తీగలు తెగి ఇళ్లపై పడతాయో అన్న భయంతో ప్రజలు జంకుతున్నారు.ఇండ్ల మధ్యగానే విద్యుత్ తీగలు ఉండటంతో ఇల్లు కట్టుకునే అవకాశం లేక, కాలనీవాసులు ఇప్పటికీ





గుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నారు. ఇది నిన్నటి సమస్య కాదు.... గత పాలకులకు గత విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం.
ప్రాణాలు పోయాకేనా చర్యలు?
ప్రమాదం జరిగిన తర్వాతేనా స్పందన?
చేతులు కాలాక ఆకులు పట్టుకునే ధోరణితో విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజల భద్రతపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ శాఖ వైఖరిని వారు తీవ్రంగా ఖండిస్తున్నారు.
-ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలి.
-గ్రామ ప్రజలకు ప్రాణ భద్రత కల్పించాలి.
-ప్రమాదం జరిగేలోపే చర్యలు తీసుకోవాలి.
లేకపోతే ప్రజల ఆగ్రహానికి, ఉద్యమాలకు, పెద్ద ఎత్తున పోరాటాలకు విద్యుత్ శాఖే బాధ్యత వహించాల్సి ఉంటుందని రామయ్యపల్లి ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# శివ్వంపేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 26:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ, రాజకీయ కార్యాలయాల వద్ద ఘనంగా త్రివర్ణ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించా రు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో కమలాద్రి చారి,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో నాగలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మధుకర్ రెడ్డి,మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్,పశు వైద్యశాల కార్యాలయం వద్ద డాక్టర్ సంధ్యారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి రమాదేవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు బాలచంద్రం , శాఖ గ్రంథాలయంలో



అర్చన జెండా ఆవిష్కరణ చేశారు.అలాగే గాంధీ విగ్రహం వద్ద గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,శివ్వంపేట పీఏసీఎస్ కార్యాలయంలో మధు,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని వివిధ శాఖల అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 26 :**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా వివరించారు. వేడుకల్లో భాగంగా డీఆర్డీఓ, హౌసింగ్, వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో శకట ప్రదర్శనలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు.



వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆరు పాఠశాలలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన డీడబ్ల్యూఓ, డీఆర్డీఓ, జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న 41 జంటలకు ఒక కోటి రెండు లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు.



తొమ్మిది మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేశారు. వీరిలో ఐదుగురికి ల్యాప్టాప్లు, ఒకరికి ట్యాబ్, ముగ్గురికి 5జీ మొబైల్ ఫోన్లు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, టి జి ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి లు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఎస్పీ పరితోష్ పంకజ్, పోలీస్ అధికారులు, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజా, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో పాఠశాల ప్రహరీ గోడ పూర్తి

**-సర్పంచ్ కల్లూరి హనుమంతరావు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 26:**

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేసి ఘనంగా ప్రారంభించుకుందామని స్థానిక సర్పంచ్ కల్లూరి హనుమంతరావు తెలిపారు. మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కాగా, సోమవారం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర బట్టాచార్య, ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులతో కలిసి భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎదుల్లాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. నెల రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేసిన అనంతరం స్థానిక శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రహరీ గోడను ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వంశీ, మాజీ సర్పంచ్లు బొడ్డు పోచయ్య, కల్లూరి వెంకటేష్, కోరేల్లి సునందా రెడ్డి, ఐకేపీ వీఓఏ మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, అంగన్వాడీ కార్యకర్త లత, పంచాయతీ వార్డు సభ్యులు సాయిలు, పుల్గం నవ్య, మహిపాల్ రెడ్డి, బాలకుందు జనార్దన్, సత్యకళ కృష్ణ, పద్మా ప్రభాకర్ రెడ్డి, పైనం నర్సింలు, సహదేవ్, నాయకులు మల్రి మహేందర్ రెడ్డి, విద్యార్థులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**సంగారెడ్డి, జనవరి 26**

మండలంలోని రామన్నగూడెంలో రహస్య ప్రదేశంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సోమవారం ఎస్.హెచ్.ఓ ఎస్ఐ యయాతి రాజు నేతృత్వంలో సోదాలు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులు ను అదుపులోకి తీసుకుని,ఐదు సెల్ ఫోన్ లు,ఐదు ద్విచక్రవాహనాలు,52 పేక ముక్కలు స్వాధీనము చేసుకుని ఆటగాళ్ళు ను రిమాండ్ చేసినట్లు ఎస్ఐ యయాతి రాజు తెలిపారు.



# జిల్లా కలెక్టరేట్ లోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి , జనవరి 26, ప్రజాజ్యోతి ప్రతినిధి:-
కలెక్టరేట్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం




అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పాండు, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు అందజేత

-మాజీ డిప్యూటీ స్పీకర్,
-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి.

మెదక్ టౌన్ (ప్రజా జ్యోతి) జనవరి 26:
మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కోసం మాజీమంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి సహకారంతో ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ లు 6 ఫ్రీజర్ లను అందజేశారు.ఇందులో ముస్లిం మైనార్టీలకు 2, క్రిస్టియన్ లకు 1, పట్టణంలోని ఇతర కులస్తులందరికీ 3 ఫ్రీజర్లను అంద చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు మెదక్ మున్సిపల్ కు ఒక వైకుంఠ రథం,రెండు ఫ్రీజర్లు అందజేశానని గుర్తు చేశారు. ఫ్రీజర్ లు చెడిపోవడంతో




మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయి అన్నారు. ఫలితంగా మెదక్ పట్టణంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ దొరకని పరిస్థితి నెలకొందని చెప్పారు.పట్టణంలో ఫ్రీజర్లు దొరికాక ప్రజల ఇబ్బందులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీష్ రావు గారి దృష్టికి తీసుక వెళ్లినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన ఆయన మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఎవరైనా సరే అవసరం ఉన్నవాళ్లు ఫ్రీజర్లు తీసుకువెళ్లి వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ పంపిణి ఎన్నికల ప్రయోజనం కోసం కాదు. ప్రజల ఇబ్బందులను గుర్తించి పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మండలాల వారిగా కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు గారికి మాజీ ఎమ్మెల్సీ హుస్సేన్ గారికి పద్మ దేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆర్కేల్ల. మల్లికార్జున్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, సోహెల్,ఆర్కే శ్రీనివాస్,జ్యోతి కృష్ణ,నాయకులు సురేందర్ గౌడ్,జుబెర్ అహ్మద్, ఫాజిల్, షాకీర్,సాదిక్,సునీల్, సంతోష్,ఇమాదాద్, ఇస్మాయిల్, శ్రీనివాస్,ఓమర్ ఫరూక్,మధు, అమీర్,కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రజల అందించడమే మా లక్ష్యం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఎంపీ



బినారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వివిధ కార్యలయాల్లో, తహసీల్దార్ గ్రౌండ్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమ నికి ముఖ్య అతిథులుగ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ల్ ఎమ్మెల్యే ఎంపీ లు మాట్లాడుతూ.....సంక్షేమ ఫలాలు ప్రజల అందించడమే మా లక్ష్యం అని గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల



వ్యక్తిగత అభివృద్ధి, ప్రాంతాభివృద్ధి పైన దిన దిన అభివృద్ధి పైన ప్రజలకు అందుతున్న ఫలాలు అనుభవిస్తు గణతంత్ర సంబరాలు జరుపుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ పట్టణంలోని పలు పాఠశాలల యొక్క విద్యార్థులు నాటక నృత్యాలను ప్రదర్శించడం జరిగింది. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు అధికారుల మంచి పని ప్రదర్శన కనబరిచిన అధికారులకు ఎమ్మెల్యే



మరియు ఎంపీలు శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం విద్యార్థులు మంచి నాటక మరియు నృత్య ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే , ఎంపీ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన తదితర ఉన్నతాధికారులు సబ్ కలెక్టర్ ఉమా హారతి తో పాటు వివిధ శాఖ అధికారులు, ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ. 4 కోట్ల తో సంగారెడ్డి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణం లో నూతన భవన నిర్మాణం

3.80 కోట్లతో సదాశివపేట పట్టణం లోనూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణం
ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ప్రతిపాదనలు అందించిన జగ్గారెడ్డి సంగారెడ్డి ,



జనవరి 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=
సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో నూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు కానున్నాయి. సదాశివపేట పట్టణం లో ఆర్ అండ్ బి గెస్ట్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుంది. ఆ బిల్డింగ్ స్థానం లో రూ. 3.80 కోట్లతో నాలుగు సూట్ రూం లతో కూడిన నూతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంగారెడ్డి పట్టణం జిల్లా కేంద్రం కావడం తో వివిఐపి, విఐపి ల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడున్న గెస్ట్ హౌజ్ సరిపోవడం లేదు. దీనికి అదనంగా అదే ప్రాంగణం లో నాలుగు సూట్ రూం లతో కూడిన మరో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.4 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జగ్గారెడ్డి స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంటికి వెళ్లి ప్రతిపాదనలు అందించారు. జగ్గారెడ్డి ప్రతిపాదనలు ఆమోదించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)



ఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఖేడ్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి హాజరైనారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్నిజా అమలులోకి తెచ్చిన రోజుగా మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీ టోర్నమెంట్లో ఫైనల్ కు అల్లాదుర్గం

**-మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026 వ క్రికెట్ టోర్నమెంట్**

**-ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్**





**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 26:**

మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ అధ్యక్షుడు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి కూచన శ్రీధర్ మరియు క్రికెట్ టోర్నమెంట్ 2026 ను మెదక్ పట్టణంలో ని సి యస్ ఐ కాంపౌండ్ లోని కేసీఆర్ గ్రౌండ్ లో ఆదివారం మరియు స్పోర్ట్స్ కమిటీ సభ్యులు దాసరి శ్రీధర్, బొద్దుల విగ్నేష్, వంశీకృష్ణ, ఎం లక్ష్మణ్, నరేందర్ గౌడ్, డి శ్రీకాంత్, అవారి సుమన్, జి రవి, బోయిన శ్రీకాంత్,సమక్షంలో సోమవారం మరియు ఆదివారం రెండు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా, హోరా హోరిగా జరిగింది.ఈ టోర్నమెంట్ కు జిల్లాలోని మెదక్ మండల్, చిన్న శంకరంపేట్, చేగుంట, తూప్రాన్,రామాయంపేట్,అల్లదుర్గ్, వెల్దుర్తి, వివిధ మండలాలు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ మెదక్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి లు టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభిచారు. హోరాహోరీ గా జరిగిన టోర్నమెంట్లో ఫైనల్ కు అల్లాదుర్గం మరియు శంకరంపేట్ లు తలపడగా అల్లాదుర్గం టీం మొదటి విజేతగా నిలిచింది. రన్నర్ అప్ గా చిన్న శంకరంపేట్ లు నిలిచాయి. ఈటోర్నమెంట్ లో గెలుపొందిన టీం కు మొదటి బహుమతి గా 12వేల రూపాయలను, విన్నర్ కప్ ను రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి ద్వారా అందించారు. రెండవ బహుమతి కి 6 వేల రూపాయలును రన్నర్ అప్ కప్ ను అందించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిలుగా రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి,ప్రధాన సలహాదారుడు శ్రీధర్ బాబు, జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్,మాజీ కౌన్సిలర్ గొదల సాయిలు, జీ ఆర్ మెమోరియల్ చైర్మన్ నరేష్ బాబు,సి యస్ ఐ కాంపౌండ్ కోశాధికారి సంపత్,మెదక్ మండల అధ్యక్షులు సురేందర్ కార్యదర్శి హరీష్ కోశాధికారి ఈగ శ్రీకాంత్,సీనియర్ ఫోటో గ్రాఫర్స్ మరియు వివిధ మండల ఫోటోగ్రాఫర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గాను గౌడ సోదరులకు ప్రశంసాపత్రాలు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసలు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 26**



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ గౌరవాన్ని వెల్దుర్తి పట్టణానికి చెందిన నాలాచెరువు సోదరులు సాయి కుమార్ గౌడ్ (సబ్ ఇంజనీర్ తూప్రాన్ డివిజన్, విద్యుత్ విభాగం) మరియు నాలాచెరువు సంపత్ గౌడ్ (ఈడిసీ మేనేజర్ మెదక్ జిల్లా విభాగం) దక్కించుకోవడం గర్వకారణంగా నిలిచింది. బాల్యం నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి, కష్టపడి ఎదిగి నేడు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన వీరి ప్రయాణం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా వెల్దుర్తి గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు నాలాచెరువు సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా అభినందనలు తెలిపారు. వారి సేవాభావం మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభివృద్ధి లో భాగస్వాములు కండి**

**-మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావ్**



**మెదక్ టౌన్ ( ప్రజా జ్యోతి ) జనవరి 26:**

కాంగ్రెస్ సర్కార్ అంటేనే పేదల ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావ్ తెలిపారు. సోమవారం మెదక్ పట్టణం అవుసులపల్లి లోనీ ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లు వార్డులలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో కోట్లది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత పాలకులు పట్టణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ తోడుపునూరి చంద్రపాల్ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, బ్లాక్, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# ఉత్తమ పోలీస్ అధికారిగా సిఐ రంగాకృష్ణ కు ఘన సత్కారం



**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 26**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో మెరుగైన పనితీరుతో విశేష సేవలు అందించిన పలువురు అధికారులను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ఘనంగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రంగా కృష్ణ తన అంకితభావం, క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ప్రజల భద్రతే ధ్యేయంగా, చట్ట పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచుతున్న రంగా కృష్ణ సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ ఘనత తూప్రాన్ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 9 వ వార్డులో 6 సిసి రోడ్లకు శంకుస్థాన చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి , జనవరి 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



సంగారెడ్డి పట్టణం లోని 9 వ వార్డు లో ఆరు సిసి రోడ్డు పనులకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకుడు, 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీశైలం యాదవ్ స్వంత నిధులతో సి సి రోడ్ల నిర్మాణం చేపట్టారు. 9 వ వార్డులో ని ఆరు చోట్ల సి సి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. 35 వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 50 మంది చేరిక సంగారెడ్డి పట్టణం లోని 35 వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 50 మంది కార్యకర్తలు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి యాదగిరి, జగన్, ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, శ్రీశైలం, తులసి, చిత్తారీ యాదగిరి, జగన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా రమేష్ నాయక్



జనవరి26, (ప్రజాజ్యోతి): సర్పంచ్ ల సంఘం ఊరుకొండ మండల అధ్యక్షులుగా గుండ్లగుంటపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికైన జర్పులావత్ రమేష్ నాయక్ ను మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఎన్నుకున్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఊరుకొండ మండల కేంద్రంలో సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ నాయక్ కు ఆయా గ్రామాల సర్పంచులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ.. ఊరుకొండ మండలంలో పేరుకుపోయిన పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఊరుకొండ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్ష పదవికి మద్దతు తెలిపిన ఆయా గ్రామాల సర్పంచులు గుడిగానిపల్లి సర్పంచ్ రుక్మారెడ్డి, తిమ్మన్నపల్లి సర్పంచ్ రేణమ్మతిరుపతయ్య, జగబోయిన్ పల్లి సర్పంచ్ సోనీనరసింహ, బాల్యలోక్య తండా సర్పంచ్ అంజమ్మ హనుమంతు, నర్సంపల్లి సర్పంచ్ శైలజశ్రీశైలం, రాచాలపల్లి సర్పంచ్ మహేష్, రేవల్లి సర్పంచ్ బంగారు, రాంరెడ్డిపల్లి సర్పంచ్ అలివేలుఆంజనేయులు, బొమ్మరాసిపల్లి సర్పంచ్ తిరుపతమ్మశివయ్య, ఊరుకొండ సర్పంచ్ మంజులశ్రీనివాసులు, జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్ లు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదవాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ, లక్ష్యంతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నారాయణఖేడ్ పట్టణంలోని అర్బన్ ఫారెస్ట్‌ను పరిశీలించారు. స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి వసతి సౌకర్యాలు, నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రంథాలయంలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

### -అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్

అందోలు, జనవరి26, (ప్రజాజ్యోతి): త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని మాజీ ఎంపీ బీబీ పాటిల్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని అందుకు అనుగుణంగా కార్యకర్తలు మెరుగైన కార్యాచరణ ఏర్పాటు చేసుకొని గెలుపు దిశగా అడుగులు వేయాలని సూచించారు. దేశాభివృద్ధిలో ప్రధాని మోడీ పనితీరును వివరిస్తూ ప్రజలకు చేరువ కాగలిగితే మోడీ అభిమానులను, పార్టీ సింపతైజర్లను ఒక్కటి చేయగలిగితే మెజారిటీ స్థానాల్లో పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందుకోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు.




### సామాన్య కార్యకర్తలకు బిజెపిలో సరైన గుర్తింపు: బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ రంగారెడ్డి

అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో సోమవారం నిర్వహించిన విజయ సంకల్ప సభలో బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జ్ రంగారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తలకు కూడా బిజెపి పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందని అన్నారు. మిగతా పార్టీల వలే కాకుండా పార్టీ కోసం కష్టపడి పని చేసే సామాన్య కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీలో సముచిత ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. దేశ ప్రధాని మొదలు పార్టీ అధ్యక్షుని వరకు ఉన్నతమైన పదవులను అధిరోహించిన మహనీయులు రాజకీయ నేపథ్యం లేని కుటుంబాల నుంచి వచ్చిన వారేనని గుర్తు చేశారు. పార్టీ కోసం



కష్టపడి పని చేస్తే పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని అన్నారు. అంతకు ముందు ఉదయం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో పార్టీ కార్యాలయ ఆవరణలో అధ్యక్షురాలు మహేష్కర్ పావని జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ రంగారెడ్డి, ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ ఇంచార్జ్ రాజు రాథోడ్, ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు మహేష్కర్ పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, అనంతరావు కులకర్ణి, జగదీశ్వర్, ఆర్ ప్రభాకర్ గౌడ్, మఠం చంద్రశేఖర్, మహేష్కర్ సుమన్, రత్నపురి జగన్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి) ఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖ్యుఅతిథిగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఖేడ్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి హాజరైనరు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్నిజూ అమలులోకి తెచ్చిన రోజుగా మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు రాజ్యాంగంతోనే సమాన హక్కులు సాధ్యం గుట్టపు మచ్చేందర్

నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి) సబ్బండ వర్గాలకు ప్రజలకు సమాన హక్కులతో జీవించాలని ఉదేశ్యం తో ప్రజల ఆశయంతోనే రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. ప్రజలందరికీ అన్యాయం జరగాలని ఉద్దేశం తో అందరికి సమన్యాయం అందేలా ఉండాలని తెలిపారు.77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నారాయణఖేడ్ పట్టణంలోని గ్రోమోర్ వద్ద గల బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణ లో గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుట్టపు మచ్చేందర్పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అనుముల మారుతి,నాగల్గిద్ద మండల మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నెమ్లిమెట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్,కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,గోప్య నాయక్ తాండ మాజీ సర్పంచ్ పుండ్లిక్,సీతారాం తాండ మాజీ సర్పంచ్ రాజు,నాయకులు సంగా రెడ్డి,ఆకుల రాములు, అనుముల తుకారాం,అంజన్న,సందీప్,రాములు,నర్సింలు,సందీప్,మున్సిపల్ నాయకులు శ్రీకాంత్,తుకారాం, నరేందర్ రెడ్డి, మల్లేష్,గణేష్, సాయి చైతన్య,శ్రీకాంత్ రెడ్డి,లింగం, శివన్న,విఠల్,రుద్రయ్య స్వామి, నర్సింలు,లింగం, బీంరాజ్ , శివాజీ, గోపాల్,హన్మండ్లు,రాములు,శివాజీ, మాణిక్యం,కార్తీక్ ,రాజు, సాయిలు,ధనరాజ్,దినేష్, కాశీరాశీ,వినోద్,రాజు, మోహన్,సోపాన్,తదితర నాయకులు,కార్యకర్తలు,యువత తదితరులు పాల్గొన్నారు.